# దెయ్యం

★

శ్రీ రామారావు.

★



నాయుడుగారికోడలికి దెయ్యం పట్టిందని వూరంతా విచిత్రంగా చెప్పుకుంటున్నారు. దెయ్యాలంటూ అసలు వున్నాయా? అనేదే నా ప్రశ్న. బైబిలు కూడా దెయ్యాలున్నాయన్నది. ఆ మధ్య గాంధీ కూడా దెయ్యాలున్నాయి కాని, వాటివల్ల హానికాని, ప్రయోజనంకాని లేదు అన్నారు.

ఒకరోజున నాయుడుగారింటికి పనుండి వెళ్లాను. చాలామంది బంగాళా చుట్టూ మూగివున్నారు. హాలులో, మూలగా, పీలగా, పలచబక్కగా ఒక అమ్మాయి గోడకి ఆనుకుని, మగతగా బుర్ర వొంచుకుని వుంది. అమ్మలక్కలంతా ఆమె గురించి చోద్యంగా చెప్పుకుంటూన్నారు. "రాత్రిళ్ళు వొళ్లు తెలీకవీధులంట తిరుగుతూంటుందనీ, పగలస్తమానూ అలా మగతగానే వుంటుందనీ" అనుకుంటున్నారు.

*

రాత్రి పదిగంటలైంది. వెన్నెల యింకా రాలేదు. నక్షత్రాలకాంతి మాత్రం వుంది. సినీమానుండి సత్రం వీధిని వొస్తున్నా. సత్రం వరాండాలో తెల్లనిబట్టలు కనిపించాయి. గేటు తెరుచుకుని లోపలికి వెళుతూన్నా, నాపక్కనుండి యెవరో తప్పించుకుని పారిపోయేరు నేను మెట్లు యెక్కిచూస్తే నాయుడుగారికోడలు వుంది!

"ఎవరు నువ్వు?" అన్నాను.

కొంచం నసుకుతూ, "నాయుడుగారి కోడిల్ని"

నేను యింకాకాస్తముందుకి వెళ్ళి,

"నీకేనా—దెయ్యం పట్టిందనుకుంటున్నారు?"

ఆమె మాట్లాడలేదు.

మళ్లా నేనే,

"యిందాక యిలా వెళ్ళిందెవరు?"

బుర్ర క్రిందకి వొంచి ఆమె మాట్లాడలేదు. నేనే మళ్లా ప్రశ్నించాను.

"నీ కెందుకు?" అంది.

నాకు కోపం వొచ్చింది. కాని తమాయించుకుని,

"కావాలి" అన్నాను, ముందుగా నిలబడి.

"నువ్వెవరు?" అంది.

"నేనే, కాంగ్రెస్ సామ్యవాదిని" అన్నాను.

ఆమె మాట్లాడకండా మెట్లు దిగుతూంది. నేను ముందుకి వెళ్ళి,-

"ఎక్కడికి!" అని ఆపాను.

"ఇంటికి" అంది.

కాస్సేపు నిలబడమన్నాను. ఆమె మాట్లాడకండా కొంచం పక్కగా తప్పుకుని మెట్లు దిగుతూంది. ఆమె మెత్తని చేయిపట్టుకుని వరాండాలోకి తీసుకొచ్చాను అమె, మువ్వలాంటి చేయి పట్టుకునేసరికి యెంత భీష్మించుకుని కూచున్నా అస్ఖలిత బ్రహ్మచారినైనా నాకు కూడా కొంచం కలతపడి శరీరం అంతా గగుర్పొడిచింది.

"ఎందుకు నన్నిట్లా నిర్బంధిస్తారు!" అంది కొంచం కాతరపడ్డా గొంతుతో.

"నీ దెయ్యం సంగతి కనుక్కోవాలి" అన్నాను, కొంచం నవ్వు కనబరుస్తూ.

"కనుక్కుంటే మీకేం ప్రయోజనం?" అంది ముఖం పైకెత్తి.

"ప్రయోజనం వుంది కనుకే అడగటం"

"మళ్లా మీరు కాంగ్రెసు సామ్యవాది నంటారు. మావల్లే దేశ దాశ్య విముక్తంటారు. అహంభావం అడుగంటి పోవాలంటారు. మీరే, యిన్నీ చెప్పే మీరే, యిట్లా యేకాకిగా వున్న స్త్రీని రాత్రివూట" అని, ఆపేసింది.

"స్త్రీలు రాత్రిళ్లు, సత్రాలంట షికారుచేస్తూ, పరాయి పురుషుడితో యేకాంతంగా..."

మాట పూర్తి కాకండానే ఆమె ముందుకి వొచ్చి

"ఇట్లా మేం తిరగడానికి పురుషులేకారకులైతే...సరే దానికేం లెండి స్త్రీ పురుషుడూ రాత్రే, యేకాంతంగానే మీరన్నట్లు మాట్లాడినంత మాత్రాన ఆమె శీలానికేమిటొచ్చింది? హృదయం పవిత్రంగా వుంటే యివన్నీ దగ్గరకు చేరవుగా? మీరు మళ్లా సామ్యవాదు లంటారు దేశసేవ చేస్తానంటారు. స్త్రీ స్వాతంత్ర్యం కావాలని బల్ల గుద్ది వుపన్యాసా లిస్తారు.

"యిన్ని చెప్పే యువకులు మీరే యిల్లా మాట్లాడితే యెలా చెప్పండి, అసలు సామ్యవాదులంటే నాకు చాలా పూజ్యభావంవుంది. ఇండియాకి యేనాటికైనా స్వరాజం రావాలంటే వీరయువకులైన సామ్యవాదులవల్లే. సరే మీరు నాగురించి తెలుసుకోవడానికి వుత్సాహపడుతూన్నారు. కనుక...మీకు చెప్తాను. మీరుమాత్రం మధ్యమధ్య ప్రశ్నించవద్దు ఈ సంగతి యితర్లెవ్వరికీ తెలీసీ కూడదు."

ఆమె షరతులన్నిటికీ అంగీకరించాను. మేఘాలమాటునుండి అర్థ చంద్రుడు వొచ్చాడు. తెల్లని ఆమె చెంప మీద తల వెంట్రుకలు వాల్తే వాటిని వింతగా చూస్తున్నాడు చంద్రుడు.

"నేను పదమూడోయేట వ్యక్తురాలినై కాపరానికి వొచ్చాను. అప్పటికి యీవూళ్ళో నాభర్త ఆరోఘారం చదువుతూంటే ఆయన నిజంగా ఆయన ఆరోజుల్లో యెంత అందంగా, యౌవనశోభతో కలకలలాడుతూవుండేఆయనో మీకూ తెలిసే వుంటది. ఆయన వీధంట వెళుతూంటే, కిటికీల్లోంచి, గుమ్మాల్లోంచి చూడాని గోషా స్త్రీవుండదని నా నమ్మకం యే రాజకుమారైనా, యే అందగత్తైనా కన్నేసి, నా ప్రాణానికీ, మా ప్రేమకీ స్వస్థి వాక్యం చెప్పిస్తుందేమోనని చాలా జడిశాను. నిజంగా నా కాయనంటే వెఱ్ఱితీపి, తీరని, అనంతమైన ప్రేమ, ఆ రోజుల్లో ఆయిన్ని చూడకండా, ఆ నున్నని చెంపల్ని ముద్దు పెట్టుకోకండా ఒక్క నిమిషం వుండలేకమాయేదాన్ని. నన్ను లాలించి దగ్గరకి లాక్కుని, పెదవుల మీదా మృదువుగా ముద్దు పెట్టుకుంటే నిజంగా అప్పుడు స్వర్గం మోక్షం అదే అనిపించేది. అప్పుడు కలిగే ఆ వుత్సాహాన్ని యిప్పుడు మాటలతో చెప్పాలంటే యెలా? స్త్రీని తృప్తి పరచడం లాలించడం అంతా ఆయనకి బాగా తెలుసును. మృదువైన నా చెంపలమీద, వేళ్లు వేసి, నాతల ఆయనవేపుకి తిప్పుకుని లాక్కుని లాలిస్తే, అప్పుడు కలిగే ఆ పులకరింపులు యింకా నేటికి తలపుకి వొస్తుంటాయి. యింకా గొడవంతా యెందుకు లెండి నాకూ నా అందానికి తగినభర్తని గర్వపడే దాన్ని.

"ఇక్కడ ఆయన చదువు అయిపోయింది. చదువుకోసం పట్నం వెళ్ళిపోయేరు. నాకు యెంతో దిగులేసింది, యేడ్చేసేను. కానేంలాభం? ఆయన వెళ్లిపోయిన కొన్నాళ్ల వగకూ దిగులుగానే వుండేది. యేపని చేయడానికీ తోచేది కాదు, రాత్రిళ్లూ అసలు నిద్ర పట్టేది కాదు. చంద్రుని చల్లని కిరణాలు నాకు పిచ్చి యెక్కించ్చేవి. అలాంటప్పుడు నాకీ జీవితం మీదే రోత పుట్టేది.

ఇకా జీవితం అంతా మరిచి పోవాలనుకున్నా. బూజుపట్టి మూల ముక్కుతూన్నా భారతం తీసి విప్పాను. కుంతీ సూర్యుల సమావేశం వొచ్చింది. నావొళ్లు మండింది. రామాయణం తీశాను అశోక వృక్షం కింద సీత కూర్చుని వుంటే "భవమైదిని భార్యయే" అంటూ ప్రార్థిస్తున్నాడు, ప్రేమోపాసకుడు, రావణుడు. యికయీ గ్రంథాలు చదవకూడదనుకున్నాడు.

వేసంగి శలవులు దగ్గరౌతున్న కొద్ది ఆయన మీద మొహం యెక్కువై పోయేది, యెంతో బాధ కలిగేది. అపుడు హృదయాన్ని

కొర్కెనీ, తాపాన్నీ చల్లార్చుకునే సరికి చాలా చిక్కులుపడే దాన్ని.

వేసంగి శలవులకి ఆయన రారనీ, మైసూరు, బెంగుళూరు చూడ్డానికి వెళుతూన్నారనీ ఉత్తరం వొచ్చింది. నామీద పిడుగు పడ్డట్టు అయింది. ఆ చదువు మానేసి యిట్లా నా చేతుల్లో వుండి పోమ్మనాలనిపించింది.

పుచ్చపువ్వులా వున్నా వెన్నెల్లో డాబామీద పండుకున్నా. ఊరంతా మాటు మణిగింది. ఆకాశ......అప్పుడు. ఆయన జ్ఞాపకం వచ్చినప్పుడు కలిగిన భ్రాంతిని ఆపుకోవడం దుర్భరమైంది. దిండులో ముఖం దూర్చుకుని పండుకున్నా. కాని, నా ప్రయత్నానికీ, మనసుకీ యేమాత్రం సబంధం లేకండా పోయింది. చల్లని చంద్రుని కిరణాలు నా హృదయానికి తగిలి పిచ్చి యెక్కించేవి. అతనుకావాలని తల తిరిగేది. నరాలన్నీ తెంచుగుని అతనికోసం పరుగులెత్తేవి.

యౌవ్వన శోభతో ప్రకాశిస్తున్న శరీరాన్ని అద్దల్లో చూచుకుంటే నాకునాకే దిగులు వేసేది యింతందం, యీ శోభ అంతేనా అని యిప్పుడు, యీ సమయంలో ఆయన నా దగ్గరలేంది ఇంకెందుకు నా జీవితం?

మా మామ అరవై యేళ్ళ ముసలి వృద్ధు. అతడు పడుచు మూడో భార్యాతో కులుకుతూంటే నాకు మాత్రం అనుభవంలోకి వొచ్చాక ఆ సౌఖ్యంమీద వాంఛ వుండదూ? డాబా దిగి మా అత్తా, మామా యేం జేస్తున్నారో చూడాలని కుతూహలం కలిగింది. క్రిందకి దిగి వారి పడక గదిదగ్గరకి వెళ్ళి కిటికీలోంచి చూచాను! నా వొళ్ళు ఝల్లుమంది! జీవితంలోకల్లా స్త్రీపురుషులిద్దరూ కలసివుండటమే ఆనందమైనదీ, అమూల్యమైనదీ జీవితం అనుకున్నాను. చప్పునవొచ్చిపక్కమీద పండుకున్నాను, ఇంకా బాధ భరించడం నాశక్తి కాకపోయింది ఎదురుగుండా వరాండాలో మంచం మీద పండుకున్నా జమీందారీ ఆశ్రితుడు పార్థసారథిమీద నా మనసు పోయింది. అప్పుడు కలిగిన ఆ మోహతాపాన్ని ఆపుకోలేకపోయేను. నాక్కావలసిన...కళ్ళు, ఆ సన్నని పెదవులూ, ఆ ఆకర్షణ అతనిలో మూర్తీభవించాయి. మెల్లిగా డాబాదిగి గేటు దూకి ఆ అరుగు మీద నిలబడ్డాను. అతను గుర్రు పెట్టుకుని నాల్గు అంకెవేసి నిద్రపోతున్నాడు. గాజులచప్పుడి చేశాను. ముక్కును మూలిగేను కానేం ప్రయోజనం లేకపోయింది. వీపు మీద చేయివేసి తట్టాను. లేవలేదు చేయిపట్టుకుని అటూయిటూ గట్టిగా వూపికదలించాను. కొంచం వారగా జరిగాడు. “పార్థసారథీ!” అని గట్టిగా పిలిచాను. అతను కన్నుల నులుముకుంటూ లేచాడు. నేను లైటుకి యెదురుగా నిలబడి స్విచ్చి వేశాను. అతను దిగ్భ్రమజెంది నావేపు అదే చూడ్డం చూస్తున్నాడు. కలనుకున్నాడు కామోసు పాపం! అమాయకుడు!!

“ఎందుకొచ్చారు?”

అర్థరాత్రివేళ ఆడది వొంటరిగా యెందు కొస్తుందో! పాపం అతనేమీ యెరుగడు కామోసు! నేను నవ్వుతూ పైట పిన్ను సద్దుతూన్నట్టు నటించేను. అతను లేచాడు. లైట్ ఆర్పేసి నాబుజములమీద చేతులేసేడు. కొంచం వెనుక్కి తప్పించుకుని, “అదేమిటి?” అన్నాను. యిప్పటికి వొచ్చింది కామోసు. యీ మొగాడికి ధైర్యం!

“నేను యెరుగుదునుగా స్త్రీల్ని ...మొదట్లో అంతా అంతే!... చూస్తున్నాగా...అసలు నీ సంగతి ...యెప్పుడు నువ్వు పువ్వులా వొచ్చి...అని కాచుకుని కూచున్నా ...నువ్వీలా వొస్తావనే సంగతి నాకు తెలుసు.”

అంటూ మీదకొచ్చి నన్ను దగ్గరగా లాక్కుని గట్టిగా కాగలించుకుని పక్కమీద కూచోబెట్టాడు.

పాపం! యీ మగాళ్ల మనసుల్లో రాత్రంతా అందమైన ఆడాళ్ళు విహరిస్తుంటారు. అందమైన ఆడాళ్లంటే యీ తెగ విరుచుకు పడతారు. తమకిలాడే అందమైన మగాణ్ణిచూసి తమ భార్యకూడా ఆవిధంగానే యిదవుతుందనుకోరు. ఇంకా యెందుకొ ఆలస్యం చేస్తున్నాడు? అతన్ని సందిట్లోకి లాక్కున్నాను. అతనిలో ఉద్దేశం,

... ... ...

తొలి కోడికూసేసరికి లేచి చూచుకుంటే ఎదురుగవున్నా మేజా మీద నా కొక, బాడీ

కుప్పగా పడివున్నాయి. అతను ముసుగు పెట్టుకుని పండుకున్నాడు.

ఉదయం అస్తమానం నేనురాత్రి చేసిన పనిగురించే ఆలోచించాను. యిక అతని ముఖం చూడగూడదని ఆసంగతే ఇంక మరిచిపోవాలనీ, ఆలాంటి పాపపు పనులకి యికచోటీయకూడదు అనుకున్నా. నా భర్త ఫోటోచూస్తే నాకెంతో జాలేసింది. కళ్లల్లొంచి కన్నీళ్లు కారయి.

రాత్రి అతనిచేతుల్లో అపవిత్రం అయిన నాశరీరాన్ని సోపుతో శుభపర్చేను. కాశీగంగ కూడా పోసుకుని పవిత్రురాల్ని అయి పోయేను.

భోంచేసేప్పుడు మా అత్తగారు, "అట్లా నలిగిపోయి వున్నావేం?" అంది. ఆమాట వినేసరికి నాకెంతో భయంవేసింది. శరీరం అంతా యెందుకో మెదిలింది. హృదయం కంపమెత్తింది. నేనేమీ మాట్లాడలేదు. అవును 'అతగాడు వస్తాడనుకున్నానుసుమా! యీ మగాళ్లకి అసలేమీ తెలీదు. నిరుడీ రోజుల్లో కామోసు వొచ్చాడు. అదైనా శలవులు పూర్తి కాకండానేయెవరో స్నేహితుడు వుత్తరం రాశాడని వెళ్లిపోయేడు. వాడికైనా ఆమాత్రం తోచవద్దు? మళ్ల చదువుకుంటున్నాడు!" ఆమె మాటలు వింటూన్నంతసేపూ ఆపరానినవ్వు వొచ్చేది.

రాత్రి స్నానం చేసి బట్టలేసుకుని అత్తగారి దగ్గరకి పట్టేకోసం వెళ్లాను. ఆమె తన ముసలి భర్తకోసంమడుపులు మడచి పాందానలో పెట్టుకుని తెల్లనిచీర కట్టుకుని, నీటుగా తయారై కులుకుతూ వెళ్తోంది. నా వొళ్ళు చచ్చిపోయింది. దబ్బున వెనక్కి తిరిగి డాబా యెక్కాను. పార్థసారధి నాకోసం పంజరంలో పక్షి మేతకోసం తందనాలు ఆడినట్టు ఆ వరాండాలో తిరుగుతూన్నాడు. యెప్పుడు దేవీ ప్రసన్న మౌతుం దాని. రమ్మని చేయూపాను. దప్పున అరుగుదూకి, గేటు అమాంతంగా గెంతాడు! డాబా యెక్కేసరికి నేను యెదురుగుండా వెళ్లి స్వాధీనమయి పోయాను.

ఆ కావలింతల్లో ఆ వెన్నెలరాత్రి అంతా మైమరచి అతనితో అమూల్యంగా గడపేశాను.

* * *

ఒకనాడు అతను చెప్పాడు. జమీందారు కార్లో వెళ్తూ నన్ను చూచాడనీ, చాలా చక్కనిచుక్కనని అభినందించాడనీ, ...యింకా యేవో చెప్పుతున్నాడు. ఆ ప్రస్తాపన అంతటితో చాలించమనికొంచం ముచ్చటగా అతణ్ణి మందలించాను.

ఆకాశాన్నంతా రెండు రోజుల నుండి నల్లని మోఘాలు ఆక్రమించుకుని సూర్యరశ్మి మీకూడా అడ్డుచేశాయి. చలిగాలి హోరుమనివీస్తుంది. రాత్రి తొమ్మిదిగంటలు కొట్టారు. గదిలోనేను తలుపులు వేసుకుని రగ్గు కప్పుకుని పండుకున్నా. తలుపుమీద చప్పుడైంది. లేచి తీశాను రైమనే గాలికి బల్లమీదున్న లైట్ ఆరిపోయింది. ఎలక్ట్రిక్ లైట్ స్విచ్ కోసం అంతగా ప్రయత్నించలేదు. అతను లోపలికివచ్చిచ్చి తలుపు గడవేశాడు. అతను నా మెడమీద చల్లని చెయివేసి "నువ్వు వొప్పుకుంటూావన్న సంగతి నాకు తెలుసు" అన్నాడు, నా చెంపల మీదకి పెదవులు రానిస్తూను. నేను చట్టున దూకివేసి దూరంగా నిలబడ మన్నాను అతడు జమీందారు. అతను ప్రాధేయపడ్డం మొదలెట్టాడు. "ఏమండీ! మీరీలాంటి పనులు చేయచ్చా? యిల్లా అర్ధరాత్రివేళ యిళ్ళల్లో చొరబడొచ్చా? యే కాకిగావున్నా స్త్రీల్ని యిట్లా?...మీ దాసీలనుకున్నారా? మీ వుద్యోగస్థుల అమ్మాయిలను కున్నాగా, పెళ్ళాలనుకున్నారా?" అన్నాను. అతను నా రెండు చేతులూ పట్టుకున్నాడు. "నీకోసమే బ్రతుకుతున్నాను, కరుణించకపోతే నాకి ప్రాణంమీద ఆశలేదు" యింకా యింకా యేవో యాకరువు పెడుతున్నాడు కవిత్వపుధోరణిలో. ఆ ప్రస్తావనయిక ముగించమనీ వేగంగా దయిచేయమనీ లేకపోతే... మర్యాదా దక్కదనీ చెప్పాను. అతను నా మోకాళ్ళు పట్టుకున్నాడు. నేను విదలించుకున్నాను. అతను నన్ను కావలించుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు మా బంట్రోతుని కేకవేశాను.

"సారధికంటేనా?" అన్నాడు, బిత్తారబోయిన ముఖంతో.

"నీ అందాన్నిచూసి, నీ డబ్బునుచూసి నే ప్రేమించి, మోహిస్తానను కున్నావేమో! ప్రేమకి డబ్బుతోనూ దర్జాతోనూ యేమీ సంబంధంలేదు. ఆ సంగతి మీకు మాత్రం తెలీదు. చదువు

ఉన్నారు మళ్లీను మర్యాదగా వెళ్ళండి... సారధి! వాడు మాత్రం? నీ ఆశ్రితుడనా? లేక, నీకు ముండల్ని తార్చి నీ దగ్గర దయసంపాదిస్తున్నాడనా? వాణ్ణినీ గౌరవించడం, ప్రేమించడంను?' అన్నాను, వుద్రేకంతో.

"మరెందుకు?" అన్నాడు, అదోలా ముఖంబెట్టి.

"అతని విషయం అలావుంచండి. యికనుండైనా తాము కాస్త...జాగ్రత్తగా వర్తించండి. మీ ప్రవర్తన మార్చుకుని మెలగండి." అన్నాను.

నా వేపు కోపంగా చూస్తు, పైటగట్టిగా లాగి, రొమ్ముమీద కరిచి పారిపోయేడు చచ్చుపీనుగ! గేటు అవతల ఒక పెద్దగూడ పడిన చప్పుడైంది!

మర్నాడుదయం జమీందారు మేడమెట్లనుంచి దిగుతూంటే కాలు జారిందనీ, చాలా ప్రమాదమైన దెబ్బతగిలిందనీ సారధితో కూడా పట్నం వైద్యసాహాయం కోసం వెళ్తారనీ తెలిసింది.

* * *


రెండు రోజుల్లో సారధి వొచ్చాడు. యేవో చాలా అవసరమైన పనులున్నాయనీ, ఆయన యింకరారనీ తన్ని మాత్రం సత్రం వీధికి మకాం మార్చేయమని హుకుం అయిందనీ చెప్పాడు.

నా సారధికోసం, నా ప్రాణంలో అర్థభాగంకోసం యిట్లా యీ సత్రంలోకి వొస్తుంటా. సారధి అనేక మార్లు జమీందారు గురించి చెప్పడానికి ప్రయత్నించాడు. వాడుచచ్చుపీనుగ వాడి గొడవం యెత్తవద్దని మందలించా. అసలీ ప్రపంచంలో వున్నా అన్ని వొస్తువులూ డబ్బుతో లొంగిపోతవనీ, కొనుక్కో వచ్చనీ భ్రమిస్తారు కామోసు భూగలాలను లైన యీ జమీందార్లంతా.

---


## జీవబ్రహ్మైక్య రాజయోగ సారామృతము.

ఇది, కడప శ్రీ పరమహంస సచ్చిదానంద యోగీశ్వరులవారిచే ముద్రింపబడినది.



1276-పుటలు, 48-పటములుగలది, మూడవ కూర్పు.

| | | |
|---|---|---|
| కాలికోబయిండు | రూ. | 4-4-0 |
| గూఢార్థ సంగ్రహ సహిత శ్రీ భగవద్గీత | రూ. | 2-4-0 |
| శ్రీ కబీర్‌దాసు చరిత్రము | రూ. | 2-4-0 |
| శరీరదేవాలయ రహస్యార్థపారిజాతము | రూ. | 0-6-0 |

## చిత్రగుప్త ఆఫీసు.

సౌకారుపేట పోస్టు, మదరాసు.